## ఏకకాలంలో రుణమాఫీ

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, జూన్ 23 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. అదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుడంతో సీఎం స్పందించి డిగ్రీ కళాశాల మంజూరు చేశారన్నారు. అనంతరం పట్టణ యూత్ ప్రెసిడెంట్ ప్రకాశ్‌పై స్థానిక బీజేపీ నాయకులు హత్యాయత్నం చేయడంతో బాధితుడిని పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భారతమ్మ, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు అరవింద్‌కుమార్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, హన్మంతురెడ్డి, వర్మ తదితరులు ఉన్నారు.

**నివాళులర్పించిన ఎమ్మెల్యే**

మూసాపేట(అడ్డాకుల), జూన్ 23 : అడ్డాకుల మండలంలోని పొన్నకల్‌కు చెందిన ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి తండ్రి వెంకట్‌రాంరెడ్డి(88) మృతదేహానికి ఆదివారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఏపీ మిథున్‌రెడ్డిలు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కొండా జగదీశ్వర్, కదిరె శేఖర్‌రెడ్డి, బగ్గి కృష్ణయ్య ఉన్నారు. అదేవిధంగా మూసాపేట మండలంలోని జానంపేటలో నక్క వెంకటయ్య ఇటీవల మృతి చెందాడు. అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధితకుటుంబ సభ్యులను పరామర్శించారు.

**రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం**

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 23: రైతుకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని కేబినెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని డీసీసీ కార్యాలయం చౌరస్తాలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

అనంతరం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో రంగారావు, సంజీవ్‌ముదిరాజ్, వినోద్‌కుమార్, ఏపీ మిథున్‌రెడ్డి, బెనహర్, ఎన్‌పీ వెంకటేశ్, వసంత, కాంగ్రెస్ కార్యకర్తలు సిరాజ్‌ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి



మాట్లాడుతున్న అంబేద్కర్ సంఘం, అఖిలపక్ష నాయకులు

ఊట్కూర్, జూన్ 23: నారాయణపేట మండలం కోటకొండలో దళితులపై దాడికి పాల్పడిన వారిని పోలీసులు వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొక్కు శంకర్, కొండన్ భరత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామంలో రెచ్చిపోయిన కొందరు అల్లరి మూకలు దళితవాడలో చొరబడి దళితులను పరుశ పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడినట్లు ఆరోపించారు. ఘటనపై పోలీస్ ఉన్నతాధికారు లు తక్షణమే స్పందించాలని, నిందితులను అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. సమావేశంలో సామాజిక కార్యకర్త నారాయణ, మాజీ ఉపసర్పంచ్ గోపాల్, కాంగ్రెస్, డీఎస్పీ నాయకులు లింగప్ప, గౌతమ్, హన్మంతు, తిమ్మప్ప, నారాయణ పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

- పట్టించుకోని డీఐఈవోను తొలగించాలి




ఓ ప్రైవేట్ కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

పాలమూరు, జూన్ 23: అనుమతి లేకుండా ప్రైవేట్ కాలేజీల్లో హాస్టళ్లు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళాశాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సమస్యను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్‌సుమన్‌కు పలుమార్లు విన్నవించగా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

డీఐఈవోపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

బాలానగర్, జూన్ 23: చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఘటన ఆదివారం బాలానగర్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. మోతీగణపూర్‌కు చెందిన జహంగీర్ (50) మధ్యాహ్నం గ్రామ శివారులోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లా డు. ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందాడు. ఈ ఘటనపై మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు.


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**ఉద్యోగ అవకాశం**

★NBFC కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం 15K నుండి 20K వరకు ఇవ్వబడును. సం.ప్ర. 8660148086, 9590125555.
NT-MBNR

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794




రోడ్డుపైనే కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

**స్థలం మంజూరు చేయాలి..**



సంతకు స్థలం లేక చాలా అవస్థలు పడుతున్నాం. అధికారులు స్థలం మంజూరు చేయాలి. రోడ్డుపై వ్యాపారం చేయడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. నిత్యం వాహనాల రాకపోకలు ఉండడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– ఖాజాగౌడ్ వేపూర్ గ్రామస్తుడు

# అవస్థల చెంత 'సంత'

- రోడ్డుపైనే వ్యాపారాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, ప్రయాణికులు

హన్వాడ, జూన్ 23 : మండలంలోని వేపూర్ గ్రామంలో వారాంతపు సంతకు స్థలం లేక రోడ్డుపైనే నిర్వహిస్తున్నారు. కూరగాయలు, వివిధ రకాల చిరు వ్యాపారాలు పెట్టుకోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వివిధ గ్రామాల నుంచి వచ్చే వారితో పాటు ఇతర ప్రయాణికులు, వాహనాదారులు ఇబ్బందిపడుతున్నారు. వేపూర్ సంతకు చుట్టుపక్కల ఐదు గ్రామాలు తండాల ప్రజలు అధిక సంఖ్యలో వస్తారు. సంతరోజు ఇక్కడ స్థలాభావం వల్ల ఒకరితో ఒకరికి గొడవలు జరుగుతున్నాయి. అలాగే రాత్రివేళ విద్యుదీపాలు లేకపోవడంతో చీకట్లో ఉండలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే గతంలో సంతకు ప్రత్యేక స్థలం మంజూరు చేయాలని అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, స్థలం మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నేటికీ మారని దళితుల బతుకులు

హన్వాడ, జూన్ 23: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ రంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేవీపీఎస్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దేశంలో 10 శాతం లేని అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని, దళితులు విద్య, వైద్యరంగాల్లో పూర్తిగా వెనుకబడిపోయారన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షులు రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, నాయకులు నర్సిహులు పాల్గొన్నారు.

**దివ్యాంగులకు రూ.6వేలు పింఛన్ ఇవ్వాలి**

జడ్చర్ల టౌన్, జూన్ 23: దివ్యాంగులకు రూ.6 వేలు ఫింఛన్ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నా యకుడు జంగయ్య డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల సమితి ఆధ్వర్యంలో ఆదివారం జడ్చర్లలోని అంబేద్కర్ కళాభవన్‌లో దివ్యాంగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. నేటికీ అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు లలిత, చెన్నకేశవులు, బిచ్చూనాయక్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, పద్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

## రావూరి వనజకు సాహితీ పురస్కారం



పురస్కారాన్ని అందజేస్తున్న ప్రముఖ సాహితీవేత్తలు

పాలమూరు, జూన్ 23: జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత్రి, తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ ఆదివారం ప్రమీలా శక్తిపీఠం సాహితీ పురస్కారం అందుకున్నారు. ప్రశంసా పత్రంతో పాటు పదివేల నగదు బహుమతి అందజేశారు. హైదరాబాద్‌లోని పద్మారావునగర్‌లో గల శివానందాశ్రమంలో ఆచార్య మసన చెన్నప్ప రచించిన 'నా చూపు దేశం వైపు' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో విశిష్ట పురస్కారం అందుకున్నారు.

అనంతరం మసన చెన్నప్ప మాట్లాడుతూ ఆమె చేస్తున్న సాహితీ కృషిని కొనియాడారు. పురస్కారం అందుకున్న సందర్భంగా జిల్లా కవులు పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో జాతీయ సాహితీవేత్త, సినీ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరావు, బైనదేవదాను, గూ డూరు మహేందర్‌రెడ్డి, సత్యమూర్తి, లక్ష్మీనారాయణ, రావూరి కృష్ణకుమార్ ఇతర సాహితీ వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతంతోనే బంగారు తెలంగాణ



పురస్కారాలు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

పాలమూరు, జూన్ 23: ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోపే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని వందేమాతం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీందర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్‌లో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఐఐటీ స్థాయి విద్య నైపుణ్యాలను అందించాల్సిన అవసరముందని అన్నారు. అనంతరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పదోతరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు 17మండలాల నుంచి 58మంది విద్యార్థులు, 42 పాఠశాలలకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త దుర్గారెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నారాయణ్ గౌడ్, గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మురళికృష్ణ, రమణయ్య పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఒలింపిక్ డే



మక్తల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, జూన్ 23: అంతర్జాతీయ ఒలింపిక్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలింపిక్ డే రన్‌ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. స్థానిక మినీ స్టేడియం గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఒలింపిక్ డైరెక్టర్ మక్తల్ పురవీధుల గుండా క్రీడాకారులతో కలిసి అంబేద్కర్ రస్తా వరకు చేరుకొని ఒలింపిక్ డే విశిష్టత గురించి క్రీడాకారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ ప్రాంతంలో 70ఏండ్ల వయస్సు ఉన్న విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాలం ఎంతో మంది విద్యార్థులను జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాఅధికారి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేటలో..**

నారాయణపేట టౌన్, జూన్ 23: పట్టణంలో మినీ స్టేడియంలో ఆదివారం అంతర్జాతీయ ఒలింపిక్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో అబ్దుల్ ఘని హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి రన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒలింపిక్ క్రీడల్లో భారతజట్టు క్రీడాకారులు ప్రతిభచాటి బంగారు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, సెక్టోరియల్ అధికారి విద్యాసాగర్, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, ఫుట్‌బాల్ కోచ్ శ్రీలత, పీఈటీలు పర్వీన్, అక్తర్‌పాషా, సవిత, క్రీడాకారులు పాల్గొన్నారు.



పేటలో ఒలింపిక్ రన్‌ను ప్రారంభిస్తున్న డీఈవో

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడికి ఫిర్యాదు



హుస్సేన్‌నాయక్‌కు ఫిర్యాదు అందజేస్తున్న వెంకటేశ్

మూసాపేట(అడ్డాకుల), జూన్ 4 : అడ్డాకుల మండలంలోని బలీదుపల్లికి చెందిన ఎరుకల వెంకటేశ్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్ ప్లాట్ విషయంలో తనకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ పర్యటనకు వచ్చిన ఆయనను వెంకటేశ్ కలిసి తనకు అన్యాయం జరుగుతుందని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. విషయంపై సంబంధిత అధికారులకు సూచిస్తానని హుస్సేన్‌నాయక్ చెప్పినట్లుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది పీవీ రమణ, పాతపల్లి నరసింహ, శ్రీనివాస్ ఉన్నారు.



సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

**సీఎంకు వినతిపత్రం అందజేత**

పాలమూరు, జూన్ 23: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యుత్, ఇంటర్నెట్ అందజేయాలని ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షుడు హేమచంద్రుడు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా హెచ్‌ఎంలకు డైట్ లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్‌కు, డిప్యూటీ ఈవోలుగా పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సచ్చిదానందరెడ్డి పాల్గొన్నారు.

**ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన**

పాలమూరు, జూన్ 23: జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు కాలనీ సమీపంలో గల పవనపుత్ర కాలనీలో ఆదివారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలను కాలనీవాసులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రోచ్చారణల మధ్య కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామాంజనేయులు, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు రాజుగౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



కొల్లూరు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవాబ్‌పేట, జూన్ 23 : మండలంలోని కొల్లూరు ఉన్నత పాఠశాల 2010–11 పదోతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. 14ఏండ్ల తర్వాత పాఠశాల పూర్వ విద్యార్థులు, పూర్వఉపాధ్యాయులు ఒకే వేదికపై కలుసుకొని గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి, లక్ష్మణ్, సత్యనారాయణరెడ్డి, రాజునాయక్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, విజయ్‌కుమార్, రతన్‌సింగ్, షరీఫ్, జనార్దన్, రేవతీ జనార్దన్‌రెడ్డి, దశరథం, రాజశేఖర్ పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన కలెక్టర్ సిక్తాపట్నాయక్



సీఎంకు పూలమొక్క అందజేస్తున్న కలెక్టర్

నారాయణపేట, జూన్ 23: పేట జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను కలెక్టర్‌కు అడిగి తెలుసుకున్నారు.

**'హరితహారం'పై నిర్లక్ష్యం**

ఊట్కూర్, జూన్ 20 : మండలంలో హరితహారం కార్యక్రమంపై సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సమాచారంహక్కు చట్టం జిల్లా పరిరక్షణ సమితి కన్వీనర్ నర్సింహ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మొగ్దుంపూర్‌లో వారం క్రితం నాటిన మొక్కలకు నీళ్లు పట్టకపోవడంతో ఎండిపోతున్నాయని, ట్రీ గార్డులు లేక పశువులకు మేతగా మారుతున్నాయని ఆరోపించారు. హరితహారంపై నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి నివాళి**

ఊట్కూర్, జూన్ 23: జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహ అన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని బిజ్వారంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముఖర్జీ పోరాటంతోనే జమ్ము, కశ్మీర్‌కు స్వేచ్ఛ లభించిందన్నారు. కార్యక్రమంలో యువకులు, మహిళలు పాల్గొన్నారు.

**ఆయుర్వేదంతో రోగాల నియంత్రణ**

నారాయణపేట టౌన్, జూన్ 23: ఆయుర్వేదంతో దీర్ఘకాలిక రోగాలను పూర్తి స్థాయిలో నియంత్రించవచ్చని బీజేపీ రాష్ట్ర నాయకులు రతంగపాండురెడ్డి, సిటిజన్ క్లబ్ కార్యదర్శి వెంకటయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఆయుష్ పంచకర్మ ఆయుర్వేదిక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు సందర్శించారు. ఈ శిబిరంలో ఆయుర్వేద వైద్యురాలు ఉమారవళి 150మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రతిరోజూ ఆహార జీవనశైలిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

**మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం**

దామరగిద్ద, జూన్23: మండల కేంద్రానికి చెందిన దాసరి అశోక్ మరణించడంతో అతని మిత్రులు ఆదివారం అశోక్ తండ్రి దాసరిసురేష్‌కు ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు అశోక్‌గౌడ్ మాట్లాడుతూ తమ బాల్యస్నేహితుడైన దాసరి అశోక్ అకాలమరణం బాధించిందని, మిత్రులందరూ కలిసి రూ.27 వేలు పోగు చేసి అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో అశోక్ మిత్రులు వెంకట్రాములు పాల్గొన్నారు.

**ఉత్తమ విద్యార్థికి సన్మానం**



నందినిని సత్కరిస్తున్న వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు

భూత్పూర్, జూన్ 23 : పట్టణ పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలను సాధించిన నందినిని వంతేమాతరం ఫౌండేషన్ వారు ఘనంగా సత్కరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని సత్కరించారు. అదేవిధంగా పాఠశాల జీహెచ్‌ఎం ఆనందమ్మను సైతం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రేవతి తదితరులు పాల్గొన్నారు.

**విగ్రహ ప్రతిష్ఠకు విరాళం**



విరాళం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శేఖర్‌రెడ్డి

నవాబ్‌పేట, జూన్ 23: మండలంలోని యన్మన్‌గండ్ల గ్రామ పంచాయతీ మదిర తూక్యతండాలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠకు బీఆర్ఎస్ యన్మన్‌గండ్ల గ్రామ నాయకుడు కామునిపల్లి శేఖర్‌రెడ్డి రూ.76వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం తన నివాసంలో దేవాలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ రాంచందర్‌నాయక్, సంతోష్‌నాయక్ ఉన్నారు.

**హిందూ సమాజాన్ని రక్షించిన వీరుడు శివాజీ**

నారాయణపేట, జూన్ 23: హిందూ సంస్కృతిని సంరక్షించిన వీరుడు ఛత్రపతి శివాజీ అని అఖిల భారతీయ వనవాసీ కల్యాణ పరిషత్ విద్యా ప్రముఖ్ రామచంద్రయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని శిశుమందిర్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ సాహిత్య పరిషత్, భావ సమైక్య వేదిక ఆధ్వర్యంలో శివాజీ పట్టాభిషేక దినాన్ని(హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని) నిర్వహించారు. కార్యక్రమంలో ఆదిత్యపరాశ్రీ, బాలస్వామి పాల్గొన్నారు.

**ఘనంగా వైష్ణవిదేవి ఆలయ వార్షికోత్సవం**

నారాయణపేట టౌన్, జూన్ 23: పట్టణంలోని యాద్గీర్ రోడ్డులో ఉన్న వైష్ణవిదేవి ఆలయం 10వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమార్చన, తదితర పూజా కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు పాల్గొన్నారు.

**మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత**

మాగనూరు, జూన్ 23: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు మాగనూరు ఎస్సై మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. నేరేడుగం పెద్దవాగు నుంచి మక్తల్ మండలం సంగంబండ గ్రామానికి కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని తెలిపారు. డయల్–100 సిబ్బంది శనివారం రాత్రివేళలో గస్తీ కాస్తున్న సందర్భాల్లో నేరెడగం పెద్దవాగు నుంచి ఇసుకను తరలిస్తున్నా మూడు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి సంగంబండకు చెందిన ట్రాక్టర్ యజమానులు నరసప్ప, బొక్కల మారెప్ప, నేరెడుగం గ్రామానికి చెందిన బొందలకుంట రాజురెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ట్రాక్టర్లను సీజ్ చేస్తామన్నారు.